మన చౌరాస్తా
తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 99 | ఆదివారం, 08 మార్చి 2026 | పేజీలు : 4



# మహిళల రక్షణ మనందరి బాధ్యత

- వారి కోసం ఎన్నో చట్టాలు తెచ్చాం..
- ఆర్థిక స్వావలంబన కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నాం..
- మహిళా వేధింపులను నిలదీసే సమాజం రావాలి
- 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జేఎన్‌టీయూ ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసి 'స్టాండ్ విత్ హర్' బ్రోచర్‌ను ఆవిష్కరించారు. 'మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొస్తున్నాం.. వారు ఆర్థికంగా బలపడాలనే ఆలోచనతోనే మహిళాశక్తి పథకం తీసుకొచ్చాం..' అని పేర్కొన్నారు.

- మన చౌరాస్తా, హైదరాబాద్

2

HAPPY
Women's Day




ప్రతి మహిళ ఆర్థికంగా బలపడాలి...
సమాజంలో గౌరవంగా బ్రతకాలి...
మహిళలందరి ముఖంలో చిరునవ్వు వుండాలి...
మహిళా సాధికారత కోసం అహర్నిశలు కష్టపడదాం...



అంతర్జాతీయ
మహిళా దినోత్సవ
శుభాకాంక్షలు

ఉప్పలంచి నరేందర్
ఎడిటర్, మన చౌరాస్తా,
టీఎస్‌జేయూ ప్రెసిడెంట్, జనగామ జిల్లా

www.manachourasta.com




# మహిళల రక్షణ అందరి బాధ్యత

- వారి కోసం ఎన్నో చట్టాలు తెచ్చాం..
- ఆర్థిక స్వావలంబన కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నాం..
- మహిళా వేధింపులను నిలదీసే సమాజం రావాలి
- 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి


**హైదరాబాద్, మన చౌరాస్తా :** మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జేఎన్‌టీయూ ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసి 'స్టాండ్ విత్ హర్' బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు తీసుకొస్తున్నాం.. వారు ఆర్థికంగా బలపడాలనే ఆలోచనతోనే మహిళాశక్తి పథకం తీసుకొచ్చాం.. మహిళలపై ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉంది.. వారి ప్రాధాన్యం గుర్తించి పార్టీలో పదవులు ఇస్తున్నాం.. ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలే యజమానులు.. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తోంది..' అని అన్నారు. ఇక సోషల్ మీడియాలో మహిళలను వేధించే ఘటనలు తాజాగా పెరుగుతున్నాయని, వాటిని కట్టడి చేయాల్సి ఉందన్నారు. మహిళా దినోత్సవం జరుపుకుంటేనే బాధ్యత తీరిపోయినట్టు కాదన్నారు. మహిళా నాయకత్వం నుంచి వచ్చిన పార్టీ ద్వారా రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. మహిళలను శక్తితో పోలుస్తామని.. కుటుంబ గౌరవాన్ని కూడా మహిళలతో పోలుస్తామని సీఎం తెలిపారు. మహిళలకు



వేధింపులు.. పట్టణాలు, కాలేజీలు, పబ్లిక్ ప్రాంతాలకు మాత్రమే పరిమితం కాలేదని.. సోషల్ మీడియాలో మహిళలు ఎక్కువగా వేధింపులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. మనల్ని మనం సవరించుకొని మహిళల పట్ల మన బాధ్యతల్ని నెరవేర్చాలని సీఎం సూచించారు. మహిళల రక్షణ కోసం చట్టాలు చేస్తే బాధ్యత తీరిపోయిందని అనుకోవడం తప్పని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల కేటాయింపులు, రేషన్ కార్డులు అన్నీ మహిళల పేర్లమీద ఇస్తోందన్నారు. తెలంగాణలో స్వయం సహాయక సంఘాల మహిళలకు సోలార్ పవర్ ఉత్పత్తి చేసి విద్యుత్ శాఖకు అమ్మే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. ఈ నిర్ణయంతో మహిళలు అదానీ, అంబానీల స్థాయిలో విద్యుత్ రంగంలో పోటీ పడే అవకాశం ఇచ్చామన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం పలు అవకాశాలు కల్పిస్తోందని సీఎం రేవంత్ వెల్లడించారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం ద్వారా వారి స్వేచ్ఛ పెరిగిందని సీఎం తెలిపారు. జిల్లాల్లో ప్రభుత్వ స్థలాలు కేటాయించి మహిళల చేతుల్లో పెట్రోల్ బంకులు నిర్వహించే అవకాశాలు ఇచ్చామన్నారు. దేశంలోనే తొలిసారి మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టింది తెలంగాణ ప్రభుత్వమని చెప్పారు. రాష్ట్రంలో చీఫ్ సెక్రటరీ సహా కీలక అధికార పదవుల్లో మహిళలకు అవకాశాలు కల్పిస్తున్న ప్రభుత్వం తమదే అని అన్నారు. మహిళల శక్తి, నైపుణ్యంపై ప్రభుత్వానికి సంపూర్ణ విశ్వాసం ఉందని స్పష్టం చేశారు. తెలంగాణను దేశంలోనే మహిళలకు అత్యంత భద్రత కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.మహిళల రక్షణను సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సీఎం రేవంత్ అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే కుటుంబం, రాష్ట్రం, దేశం బలపడుతుందన్నారు. మహిళలు ధైర్యంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ఎక్కడైనా మహిళలపై వేధింపులు జరిగితే నిలబడి ప్రశ్నించే ధైర్యం సమాజంలో రావాలన్నారు. కాలేజీలు, బస్టాండ్లు సహా ఎక్కడైనా జరిగే వేధింపు లను చూసీ చూడనట్టు ఉండడం కూడా నేరాన్ని ప్రోత్సహించడమే అని అన్నారు. సోషల్ మీడియా ద్వారా మహిళలపై సైబర్ వేధింపులు పెరుగుతున్నాయని తెలిపారు. మహిళలపై మార్ఫింగ్, ఫేక్ వీడియోలు వంటి సైబర్ నేరాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. కార్యక్రమంలో డీజీపీ శివధర్‌రెడ్డి, నగర పోలీసు కమిషనర్ సజ్జనార్, సినీ నటుడు సాయి దుర్గతేజ్ తదితరులు పాల్గొన్నారు.







## మృతిడి కుటుంబానికి విప్ బీర్ల పరామర్శ

**యాదగిరిగుట్ట, మన చౌరాస్తా :** యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామానికి చెందిన యడవల్లి చిన్నస్వామి గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వం విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శనివారం వంగపల్లి గ్రామానికి వెళ్లి చిన్నస్వామి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.చిన్నస్వామి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

- జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ బాలమణి శ్రీనివాస్

**జనగామ, జనగామ :** ప్రజలు తమ ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ అన్నారు. శనివారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 30వ వార్డు కౌన్సిలర్ ఆరుట్ల రాంనర్సింహా రెడ్డి (లోక్మంత్ రెడ్డి) ఆధ్వర్యంలో వార్డులో పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చైర్‌పర్సన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. వార్డులు ప్రజలు చెత్త ఎక్కడ పడితే అక్కడ వేయకుండా మున్సిపల్ బండిలోనే వేయాలని సూచించారు. పట్టణ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని కోరారు. కారయక్రమంలో మార్కెట్ డైరెక్టర్ బొట్ల నర్సింగరావు, వార్డు ఆఫీసర్ ఎం.శ్రీధర్, వార్డు అధ్యక్షుడు మంతపురి ప్రకాశ్, కార్యదర్శి నల్ల సుధాకర్, మాజీ కౌన్సిలర్ బొట్ల శ్రీనివాస్, ఎండీ ఖాదర్, సీపీఎం నాయకులు బొట్ల శేఖర్, డాక్టర్ రాజమౌళి, నాయకులు బొట్ల కిరణ్, బొట్ల మల్లయ్య, కొయ్యడ శ్రీనివాస్, పానుగంటి యాదగిరి, నమిలె నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలను కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే



**హైదరాబాద్, మన చౌరాస్తా :** హైదరాబాద్‌లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావును పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గంలోని పలు వ్యవసాయ సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. నియోజకవర్గంలోని తొర్రూరు, పాలకుర్తి, కొడకండ్ల మండలాల్లో ఉన్న వ్యవసాయ మార్కెట్ల అభివృద్ధి కోసం అవసరమైన నిధులను మంజూరు చేయాలని మంత్రిని కోరారు. రైతులు తమ పంటలను విక్రయించేందుకు సరైన వసతులు కల్పించేందుకు మార్కెట్ యార్డులలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని వివరించారు. ముఖ్యంగా రైతులకు తగిన నిల్వ గోదాములు, తాగునీటి సదుపాయం, షెడ్లు, రహదారులు, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు నిధులు అవసరమని ఉందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే వినతిపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సానుకూలంగా స్పందించి, పాలకుర్తి నియోజకవర్గంలోని వ్యవసాయ మార్కెట్‌ల అభివృద్ధికి సంబంధించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను తక్షణమే ఆదేశించారు.



# ఉన్నతమైన విద్య.. భవిష్యత్తుకు పునాది

- **విద్యార్థినులు లక్ష్యానికి అనుగుణంగా చదవాలి**
- **జనగామ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :** విద్యార్థినులు నిర్దేశిత లక్ష్యాన్ని ఎంచుకొని చదువుకుని ఉన్నతంగా ఎదగాలని జనగామ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. జిల్లాలోని చౌడారం కేజీబీవీ (కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం) పాఠశాలను కలెక్టర్ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న సౌకర్యాలు, విద్యార్థినుల వసతి, భోజన ఏర్పాట్లు, పరిశుభ్రత వంటి అంశాలను పర్యవేక్షించారు. అలాగే ప్రతి తరగతి గదికి వెళ్లి విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. వారి బోధన సామర్థ్యాలను పరీక్షించి పలు ప్రశ్నలు అడిగారు. ముఖ్యంగా గణితంపై పట్టు సాధించాలని సూచించారు. పాఠశాలలో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని, విద్యార్థినులకు మంచి వాతావరణంలో బోధన అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అదే విధంగా విద్యార్థినులు బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ప్రోత్సహించారు. పాఠశాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ పరిశీలనలో ఎస్‌ఓ రాణి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

జిల్లాలోని చౌడారం గ్రామ పంచాయతీలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని లబ్ధిదారులతో మాట్లాడి.. ఇళ్ల నిర్మాణ పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. అదే విధంగా పనులు నాణ్యతతో, వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట హౌసింగ్ పీడీ మాతృనాయక్, ఇతర సంబంధిత అధికారులు ఉన్నారు.

## పారిశుధ్య నిర్వహణ పక్కాగా చేపట్టాలి

**లింగాలఘణపురం, మన చౌరాస్తా :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని నెల్లుట్ల పంచాయతీ పరిధిలో గల చెరువు వద్ద రోడ్డుకు ఇరువైపులా జరుగుతున్న పారిశుధ్య నిర్వహణ పనులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పిచ్చి మొక్కలు, ప్లాస్టిక్ కవర్లు, చెత్త తొలగింపు పరిక్రియను పక్కాగా చేపట్టాలని సూచించారు. అలాగే రోడ్ల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





# నూతన కౌన్సిలర్లకు సన్మానం

**జనగామ, మన చౌరాస్తా :** ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన కౌన్సిలర్లను జనగామ పట్టణానికి చెందిన ఏకశిలా పరపతి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కుర్రెముల యాదగిరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికల్లో విజేతలైన సంఘం సభ్యులు దోర్నాల అనిత వెంకటేశ్వర్లు, బుక్క బాల భరద్వాజ్‌ను సత్కరించారు. కార్యక్రమంలో కాసర్ల పరుశురాములు, రాపాక లక్ష్మణ్, కన్నా పరశురాములు, వి.విజయ్ కుమార్, దూడల రమేష్, అంబటి రాజయ్య, మాచర్ల ప్రభాకర్, వెంకటేశ్వర్ రెడ్డి, నరసింహారెడ్డి, దస్రు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి సంక్షేమం ప్రభుత్వ లక్ష్యం

- **ప్రభుత్వ పథకాలను సద్వినియోగించుకోవాలి**
- **మంత్రి కొండా సురేఖ**

**వరంగల్, మన చౌరాస్తా :** అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం వరంగల్ కాశిబుగ్గ 20 డివిజన్‌లో వివిధ పార్టీలకు చెందిన నాయకులు మంత్రి సురేఖ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాశిబుగ్గ జంక్షన్ నుంచి తిలక్ రోడ్డు కెవిఎస్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేవీఎస్ ఫంక్షన్ హాల్ లో టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీలో చేరికల సంబంధించిన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఖ్యాతం రవీందర్ కు పార్టీ కండువాగప్పి మంత్రి కొండ సురేఖ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మంత్రి సురేఖ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోపరుచుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేయలన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి తన దృష్టికి తీసుకురావాలన్నారు. పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు తప్పనిసరిగా గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు గోపాల నవీన్ రాజ్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు ఓని భాస్కర్, దాసరి రాజేష్, కుసుమ సతీష్, నమిండ్ల లావణ్య, రాజమణి, సంతోష్ పాల్గొన్నారు.



# వెంకటాయపాలెం అభివృద్ధి కృషి

**- గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు**

**రఘునాథపల్లి, మన చౌరాస్తా :** రఘునాథపల్లి మండలం అశ్వరావుపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని వెంకటాయపాలెంను స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృషితో అభివృద్ధి చేస్తామని జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు తెలిపారు. శనివారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ వార్డు సభ్యులు నూనేముంతల శారద సంతోష్ గౌడ్ అక్కడి అంగన్వాడీ సెంటర్ బీరువా, 20 కుర్చీలు బహూకరణ చేయగా ఆ కార్యక్రమంలో పాల్గొని వారిని అభినందించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ వెంకటాయపాలెంలో అద్దె ఇంట్లో అంగన్వాడీ సెంటర్ ఉండగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే అంగన్వాడీ సెంటర్ నిర్మాణానికి నిధులు మంజూరి చేస్తున్నట్లు తెలిపారు. అలాగే కమ్యునిటీ హాల్ నిర్మాణం కోసం నిధులు విడుదల చేస్తానని ఏమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు.



ఇక్కడి ప్రజలు అశ్వరావుపల్లి గ్రామానికి రేషన్ బియ్యంకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున జిల్లా కలెక్టర్, అధికారులతో మాట్లాడుతూ ఇక్కడే బియ్యం ఇచ్చేవిధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ పొనగంటి చైతన్య రాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, మాజీ సర్పంచ్లు తూముకుంట్ల సురేందర్ రెడ్డి, నాయకులు నామాల బుచ్చయ్య, గాదె మహేందర్ రెడ్డి, తాళ్లపల్లి కుమార్, అంగన్వాడీ టీచర్ అయిలోని శారద తదితరులు పాల్గొన్నారు.

# 'ప్రగతి ప్రణాళిక'ను సక్సెస్ చేయాలి

- మెరుగైన వైద్య సేవలు అందించాలి
- పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే అనారోగ్య సమస్యలు దరిచేరవు
- ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రునాయక్



**మహబూబాబాద్, మన చౌరాస్తా :** ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ అన్నారు. శనివారం జిల్లాలోని డోర్నకల్ మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, ఎంపీడీవో, తహసీల్దార్, మార్కెట్ పరిసరాలను ఆకస్మికంగా సందర్శించారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను కలెక్టర్ స్నేహ షబరీష్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, సరైన కారణం, ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరయ్యే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సిబ్బందితో కలిసి ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని మార్కెట్ పరిసరాలను సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సౌకర్యార్థం సమస్యలను పరిష్కరించి మార్కెట్ విస్తరించి అందరికీ సౌకర్యవంతంగా ఉండాలని తెలిపారు. ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి, క్షేత్రస్థాయిలో అమలు చేస్తుందన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, చెక్కులను పంపిణీ చేశారు. కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి విభాగానికి సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రానున్న రోజుల్లో అన్ని విభాగాలకు సంబంధించి పక్క ప్రణాళికతో కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు సేవలు అందించాలని, క్షేత్రస్థాయిలో జిల్లా వ్యాప్తంగా కార్యక్రమాలు జరిగే వివరాలు అంశాలను తెలియపరచాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో డోర్నకల్ మున్సిపల్ చైర్పర్సన్ కొండేటి రాజకుమారి, వైస్ చైర్ పర్సన్ మాదా లావణ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా 'న్యూటన్ హైస్కూల్' వార్షికోత్సవం

**మోతినగర్, మన చౌరాస్తా :** మోతినగర్‌లోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో శనివారం న్యూటన్ హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కరస్పాండెంట్ పి.జనార్దన్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. న్యూటన్ స్కూల్ మోతీనగర్ బ్రాంచ్ హెడ్స్ రవి, రాజు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పి.జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయడంలో వార్షికోత్సవాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ సుభాషిణి వార్షిక నివేదికను సమర్పించి, పాఠశాల సాధించిన విజయాలను వివరించారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. దేశభక్తి గీతాలు, జానపద నృత్యాలతో విద్యార్థులు స్టేజీపై సందడి చేశారు. టీచర్ల పర్యవేక్షణలో జరిగిన ఈ వేడుకల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. భారీ సంఖ్యలో హాజరైన తల్లిదండ్రులు తమ పిల్లల ప్రదర్శనలను చూసి మురిసిపోయారు. ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బంది సమన్వయంతో ఈ కార్యక్రమం ఘనంగా ముగిసింది.

# భీమదేవరపల్లిలో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి పథకం కింద లబ్ధిదారికి చెక్కు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా భీమదేవరపల్లి గ్రామానికి చెందిన గడల కుమారస్వామి, హేమలతల కుమార్తె గడల హారికకు కళ్యాణ లక్ష్మి చెక్కును సర్పంచ్ మాచర్ల కుమారస్వామి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు చెందిన ఆడపిల్లల వివాహాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణ లక్ష్మి పథకం ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారు. ఈ పథకం ద్వారా అనేక కుటుంబాలకు ఆర్థిక సహాయం అందుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీపీఓ సారంగపాణి, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజు, వార్డు సభ్యులు సంధ్యా, శ్రీనివాస్ రెడ్డి, పోలు అశోక్, వెంకటేశ్వర్లు, బొల్లంపల్లి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



# ముత్తారం బడిలో స్వచ్ఛత కార్యక్రమం

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** భీమదేవరపల్లి మండలం ముత్తారం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఊరడి భారతి జైపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ మాట్ల హరికుమార్, పంచాయతీ కార్యదర్శి సంపత్ కుమార్ పాల్గొన్నారు. వారు పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, పిల్లలకు నాణ్యమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఉన్న పిచ్చి మొక్కలు, చెత్తను తొలగించి శుభ్రపరిచారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే పరిశుభ్రతను పాటించడం ఎంతో అవసరమని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు కొర్ర తిరుపతి, పార్నందుల నవిత, రేణికుంట్ల సందీప్, దొండ మౌనిక, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రియదర్శిని, ఉపాధ్యాయులు రాజిరెడ్డి, మల్టిపర్పస్ వర్కర్లు ఫిలిప్, ప్రేమనందం, వెంకటమ్మ, వీరమ్మ, కొమురయ్య, సిబ్బంది లలిత తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** భీమదేవరపల్లి మండలంలోని ముత్తారం గ్రామంలో ఉన్న శ్రీ త్రికుటేశ్వరాలయంలో నిర్వహిస్తున్న నూతన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు శనివారం రెండో రోజు ఘనంగా కొనసాగాయి. ఫాల్గుణ మాసం బహుళ చవితి సందర్భంగా యాగశాలలో పలు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఉదయం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య గణపతి హోమం, నవగ్రహ హోమం, మూలమంత్ర సుదర్శన హోమం నిర్వహించారు. అనంతరం ప్రతిష్టించనున్న దేవతామూర్తులకు పంచామృతాభిషేకం నిర్వహించి హోమగుండాలలో ప్రత్యేక హోమాలు చేశారు. ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో కిక్కిరిసి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మహిళల కోసం సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారికి కుంకుమార్చన చేసి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే ధాన్యదివాసం, ఫలపుష్పాదివాస కార్యక్రమాలను కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ప్రతిష్టాపన మహోత్సవాలు గ్రామంలో భక్తి వాతావరణాన్ని నెలకొల్పుతున్నాయి. ఈ నూతన విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవానికి సిద్దిపేట జిల్లా అనంతసాగర్ సిద్ధాశ్రమం పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ రాజయోగి సిద్దేశ్వర మహారాజ్ హాజరుకానున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.





# న్యూ మాడల్ స్కూల్‌లో మహిళా దినోత్సవ వేడుకలు

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యూ మాడల్ స్కూల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించారు. స్కూల్ కరస్పాండెంట్ భేరే యాదగిరి మాట్లాడుతూ ప్రపంచ మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులతో కలిసి కరస్పాండెంట్ యాదగిరి కూడా చిందులు వేయడంతో పాఠశాల ప్రాంగణం చప్పట్లతో మారుమోగింది. కార్యక్రమంలో పిన్నిపానే ఉమామహేశ్వర్, డైరెక్టర్లు గోపాలరెడ్డి, సురేష్, కరుణశ్రీ, అమరాధ, పద్మ, సంధ్యారాణి, స్పృష్కిక విజేత, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**